విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శుక్రవారం 27 సెప్టెంబరు 2024 8 పేజీలు

వెంకటగిరి పోలేరమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ

ముగిసిన జాతర - జాతరలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరవున గురువారం పట్టు వస్త్రాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమర్పించి అమ్మవారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మంత్రికి ఘన స్వాగతం లభించింది. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మంత్రులకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం చేయించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికారు. దేవాదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో గడిచిన నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్ర పండుగగా గుర్తించమని పలువురు అడిగినా దీనిని ఆమోదిం చలేదు కాని చివరి సంవత్సరం ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని రాష్ట్ర పండుగలకు అవసరమైనటువంటి నిధులు ఆయా ఆలయాలకు సరైన ఆదాయాలు లేకపోతే వారికి కూడా దేవాదాయ శాఖ నుండి నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందని తెలిపారు.

2లో

ఉల్లాసంగా.. ఉత్సాహంగా 3కె రన్

.... ప్రారంభించిన ఎమ్మెల్యే , కమిషనర్ ....

విశాలాంధ్ర - తిరుపతి : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన 3కె రన్ ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. ఈ 3కె రన్ ను గురువారం ఉదయం వివేకానంద కూడలి వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య జెండా ఊపి ప్రారంభించారు. వివేకానంద కూడలి నుండి ప్రారంభమైన టౌన్ క్లబ్, బాలాజీ కాలనీ మీదుగా ఎస్.వి.యూనివర్సిటీ వరకు ఈ 3కె రన్ పరుగు పందెంలో పెద్ద యువకులు, విద్యార్థులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కోసం స్వచ్ఛత హి సేవ లో భాగంగా గత పది రోజులుగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. స్వచ్ఛ భారత్ ప్రధాని నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన గొప్ప పథకం అన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో ఇల్లు, పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. ప్రజలు కూడళ్ళలో, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. యువత పరిశుభ్రతపై తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.

2

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగలి ఘాట్ రోడ్ లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఆగి ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను మరో లారీ ఢీకొనడంతో ఆయిల్ ట్యాంకర్ పూర్తిగా దగ్ధమైంది.

2

ఉత్సవాల దేవునికి ఏడాది పూర్తి...

ఉత్సవాలే.. ఉత్సవాలు

- 365 రోజుల్లో 450పై ఉత్సవాలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : స్మరణా త్సర్వపాపఘ్నం స్తవనా దిష్టవర్షిణమ్ దర్శనా న్ముక్తిదం శ్రీనివాసం భజే నిశమ్'అని స్వామిని తలంచిన అన్ని పాపాలు హరించబడుతాయి, కోరికలు ఈరేడు తాయి, ముక్తి సంప్రాప్తిస్తుంది అన్నది శ్రీవారి భక్తుల ప్రగాఢ విశ్వాసం భక్తజనప్రియుడు, ఆశ్రితకల్ప తరువు, కోరిన వరాలిచ్చే కోనేటిరా యుడ్కెన శ్రీ వేంకటేశుడు వెలసివున్న తిరుమల దివ్యక్షేత్రంలో అన్నీ అద్భుతాలే నిత్య కల్యాణం పచ్చతోరణంగా ప్రసిద్ధి గాంచిన వేంకటా చలంలో ప్రతి రోజూ ఉత్సవమే. సుప్రభాతం, తోమాల, సహస్రనా మార్చన వంటి

2లో

ఉత్సవాలే.. ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి) నిత్యోత్సవాలు, అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, పూలంగి, శుక్రవారాభిషేకం వంటి వారోత్సవాలు, రోహిణి, ఆరుద్ర, పునర్వసు, శ్రవణం వంటి నక్షత్రోత్సవాలు, కోయిలాళ్వార్ తిరుమం జనం, ఉగాది ఆస్థానం, తెప్పోత్సవం, పద్మావతి పరిణయం, జేష్ఠాభిషేకం, ఆణివార ఆస్థానం, పవిత్రోత్సవం, బ్రహ్మోత్సవం వంటి సంవత్సరోత్సవాలతో ప్రతిరోజూ ఒక పండుగగా, ప్రతిపూటా పరమాన్నభరిత నివేదనలతో, ఏడు కొండలవాడు ఏడాది పొడవునా పూజలందుకుంటూ ఉత్సవాల దేవునిగా, ఆరాధింపబ డుతున్నాడు. సంవత్సరానికి ఉన్నవి 365 రోజులే కాని కొండలరాయునికి ఉత్సవాలు 450 కి పైమాటే అంటే అతిశయోక్తిలేదు. అలంకార ప్రియుడైన శ్రీహరి వైభవాన్ని తిలకింప వేయికన్నులైనా చాలవు. స్వామివారి ఉత్సవమూర్తియైన శ్రీ మలయప్ప తన ఉభయదేవేరులైన శ్రీభూదేవీలతో కూడి సర్వాంగసుందరంగా అలంకృతుడై తిరు ఉత్సవాలలో పాల్గొంటూ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తాడు.

పట్టు వస్త్రాల సమర్పణ

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర పండుగకు ప్రభుత్వం తరపున రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక మంత్రిని ఎంపిక చేసి అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలు ఇవ్వడానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేశ్‌ని ప్రభుత్వం ఎంపిక చేసి చేసి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధికారులు అందరు సమన్వయం చేసుకొని ఈ పండుగను మంచి వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రోజు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేశ్ అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు. మొట్టమొదటిగా వెంకటగిరి శాసనసభ్యులు అభ్యర్ధన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయ శాఖ నిధుల నుండి అవసరమైనటువంటి ఇటువంటి పండుగలకు రూ.50 లక్షల వరకు ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని జి.ఓ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి నటువంటి సంక్షేమం, అభివృద్ధితో పాటు ఆద్యాత్మిక కార్యక్రమాలతో అతి పవిత్రంగా నిర్వహించుకోవాలని ఉద్దేశంతో 8 రాష్ట్ర పండుగలలో తొలి పండుగగా ఇక్కడ వెంకటగిరిలో ఉన్నటువంటి పోలేరమ్మ కార్యక్రమాన్ని నిర్వహించడం, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ర ప్రభుత్వం ప్రతినిధిగా నేను ఇక్కడికి వచ్చి ఇక్కడ మంత్రివర్యులు, శాసనసభ్యులు, అధికారుల సమక్షంలో పట్టువస్త్రాలని లాంచనప్రాయంగా అమ్మవారికి సమర్పించడం చాల ఆనందకరం, అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ సత్య నారాయణ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, వెంకటగిరి శాసనసభ్యులు కొరుగొండ్ల రామకృష్ణ, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆలయం ఈవో శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోలేరమ్మ జన జాతర : భక్తుల కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా పేరుపొందిన వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతర గురువారం రాత్రి విరూపణ మండపంలో నిష్క్రమణ కార్యక్రమంతో ముగిసింది. బుధవారం రాత్రి 12 గంటల తర్వాత జరిగిన నాగరాజు తర్వాత బజారు వీధిలోని పోలేరమ్మ గుడి వద్ద నిలుపు కార్యక్రమంతో మొదలైన రెండవ రోజు జాతర భక్తుల సందర్శనార్థం సాయంకాలం ఐదు గంటల వరకు ఉంచి ఆ తర్వాత నిమజ్జనం చేశారు. గురువారం వేకువజామున భక్తుల దర్శనం ప్రారంభమై ఉదయం 11 గంటలకు వెంకటగిరి మహారాజ సంస్థానం నుంచి సరవళ్ళ సాంఘ్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు గంటల ప్రాంతంలో గంగ దీపాలతో ఊరి పొలిమేరల్లో పర్యటించారు. అనంతరం అమ్మవారికి దున్నపోతును బలి ఇచ్చి అనంతరం బలిఖడ్గాన్ని ఊరేగిస్తూ గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుడి వద్ద నుండి అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంతో ఊరేగిస్తూ రాజా వీధి కాసిపేట మీదుగా మల్లమ్మ గుడి వద్దనున్న విరూపణ కార్యక్రమాన్ని దాని కొరకు రాజా గారు ఏర్పాటు చేయబడిన వ్యక్తులచే విరూపణ నిర్వహించారు. దీంతో జాతర ముగిసింది.

పోలేరమ్మ తల్లి మొక్కు చెల్లించుకున్న మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి శ్రీ పోలేరమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించకుని సారె సమర్పించిన సోమిరెడ్డి లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనందంగా ఉందిఎన్నికల్లో గెలిపించమని గత ఏడాది అమ్మవారిని కోరుకున్నాను. శ్రీపోలేరమ్మ తల్లి ఆశీస్సులతో భారీ మెజార్టీతో విజయం సాధించాను పోలేరమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలతో పాటు ఎన్డీఏ ప్రభుత్వానికి ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిపించి పంటలు బాగా పండేలా కరుణించాలని వేడుకున్నాను

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

(మొదటి పేజీ తరువాయి) దీంతో ఆయిల్ ట్యాంకర్ లో నిద్రిస్తున్న డ్రైవర్ సజీవ దహనం కాగా, తీవ్ర గాయాలకు లోనైన మరో లారీ క్లీనర్ మృతి చెందాడు. బెంగళూరుకు వెళుతున్న ఆయిల్ ట్యాంకర్‌ను తూర్పుగోదావరి చెందిన డ్రైవర్ రామరాజు బంగారుపాలెం మండలం మొగిలి ఘాట్ రోడ్డు వద్ద ఆపి లారీలో నిద్రిస్తుండగా వెనుక నుంచి వచ్చిన మరో లారీ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి డ్రైవర్ రామరాజు సజీవ దహనం కాగా, ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్న మరో లారీ క్లీనర్ యాదగిరి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ఈ ఘటనపై బంగారుపాళ్యం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

ఉత్సాహంగా సాగిన 3కె రన్

(మొదటి పేజీ తరువాయి) పరిశుభ్ర నగరంగా తిరుపతిని దేశంలో నెంబర్ వన్ గా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు చెత్త పన్ను ను రద్దు చేశారని అన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వచ్చత హి సేవ కార్యక్రమంలో పరిశుభ్రత పై ప్రజలందరికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ 17 నుండి గాంధీ జయంతి వరకు స్వచ్చత హి సేవ కార్యక్రమం ఉంటుందని అన్నారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కోసం పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. వేస్ట్ టు వండర్ పోటీలు, పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణ, పి.పి.ఈ కిట్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 1వ తేదిన పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. మ్యాప్ మై ఇండియా యాప్ ను ప్రజలందరూ డౌన్లోడ్ చేసుకుని పారిశుధ్య సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. 3కె రన్ పురుషుల విభాగంలో హేమంత్ కుమార్, సాంసన్, సాయి కృష్ణ, మొదటి, రెండవ, మూడవ స్థానంలో నిలిచారు. మహిళా విభాగంలో గౌతమి, చౌడేశ్వరి, బబిత మొదటి, రెండవ, మూడవ స్థానంలో నిలిచారు. పిల్లల విభాగంలో దానిష్, ప్రదీప్ కుమార్ లు మొదటి, రెండవ స్థానాల్లో నిలిచారు. గెలుపొందిన వారికి అక్టోబర్ 2న జరిగే కార్యక్రమం లో నగదు బహుమతులు అందిస్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, సెట్విన్ సి ఈ ఓ మురళీకృష్ణ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ మేనేజర్ సయ్యద్, శానిటరీ సువర్ వైజర్ చెంచయ్య, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

3వ తేది నుంచి జరిగే దసరా నవరాత్రి ఉత్సవాలను

విజయవంతం చేద్దాం

: ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రతాప్ స్వామి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : అక్టోబర్ 3వ తేదీ నుంచి నిర్వహించనున్న దేవీ నవరాత్రి ఉత్సవాలను విజయవం తం చేద్దామని ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రతాప్ స్వామి అన్నరు. రామచంద్రాపురం మీడియా కేంద్రంలో గురువారం ప్రతాప్ స్వామి దసరా నవరాత్రి ఉత్సవాల కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని సూరావారిపల్లి గొల్లపల్లిలో ఉన్న సురభి గో సంరక్షణ శాలలో 3వ తేది ఉదయం దీక్షాదారులకు కంకణ ధారణ ఏడు గంటలకు ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. 12 వ తేదీ సాయంకాలం దీక్ష విరమణ కంకణ విసర్జన చేయడా నికి నిర్ణయించినట్లు వివరించారు. లోక కళ్యాణం కోసం 12వ తేదీ ఉదయం 11 గంటలకు కాళీ కాలభైరవ కళ్యాణం నిర్వహించను న్నామన్నారు. ప్రతి రోజు ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని తీర్చిదిద్దను న్నట్లు చెప్పారు. ప్రతిరోజు రాత్రి భజన బృందాలతో సురభి గో సంరక్షణ శాల ప్రదక్షణ చేయ ను న్నా మన్నారు. భక్తులకు ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ చేయడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని విన్నవించారు. ప్రతిరోజు సురభి గో రక్షణ శాల యందు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో హరి, మురళి పాల్గొన్నారు.

పోలేరమ్మను దర్శించుకున్న నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : శక్తి స్వరూపిణి వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ తల్లిని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త , తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. అమ్మవారి కి సాంప్రదాయ పసుపు..కుంకుమ సారె సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం వెంకటగిరి రాజా కుటుంబీకులు మాజీ ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణయాచేంద్రసర్వజ్ఞకుమారయాచేంద్రలను మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్య సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని , వాలయానంద పురంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు ఆదిశంకరాచార్య బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సభ్యులు స్వర్గీయ. కొండా వెంకట మధుసూదన్ రావు జ్ఞాపకార్థం విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థితి లోకి రావాలన్నారు. ఈ కార్యక్రమము లో ఎం. ఈ .వో సనత్ కుమార్ సంఘ సభ్యులు ఎస్వీ శ్రావణ్ కుమార్ , బాలాజీ కాశీ విశ్వేశ్వర శర్మ జనార్ధన్ పవన్ కుమార్ , నారాయణ తదితరులు , పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	చిన్నస్వామిరెడ్డి కె, లోకానంద రెడ్డి కె, రోజా కె, కృష్ణమ్మ కె LP0000000030220	20-జూన్-24 13- జూన్-24 నాటికి రూ. 1556716	సర్వే నం. 60-1, బుచ్చిరెడ్డి కండ్రిగ గ్రామం, ఆళ్లమడుగు పోస్ట్, వేదూరుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా, బుచ్చిరెడ్డి కండ్రిగ, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్-517582, 340 చదరపు అడుగుల కొలత.	లాంఛనప్రాయ స్వాధీనత స్వాధీనత తేదీ: 21-09-2024

తేదీ: 27.09.2024
ప్రదేశము: చిత్తూరు
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

- టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి

విశాలాంధ్ర – పుంగనూరు: మండలంలోని ఏటి వాకిలి పంచాయతీలోని ప్రసన్నయ్యగారి పల్లి గ్రామంలో టిడిపి మం డల ప్రధాన కార్యదర్శి మోపురి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం రోజున ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇది మన మంచి ప్రభుత్వ కరపత్రాలను ఇంటింటా ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఈ వందరోజుల కూటమీ ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కుటమి ప్రభుత్వం వంద రోజుల పరిపాలన పై ప్రజలతో మమేకం కావడం జరిగిందని ప్రజల నుండి ప్రభుత్వానికి మంచి మద్దతు లభించిందన్నారు. గతంలో సంతోషంగా జీవించే వాళ్ళం కాదని కుటమి ప్రభుత్వం వచ్చిన నాటినుండి స్వచ్ఛందంగా ప్రశాంతంగా గ్రామాల్లో గాని పట్టణాల్లో గాని తమ పనులకు తాము తిరగ గలుగుతున్నామన్నారు. రాక్షస పాలన పోయి ప్రజా పాలన రావడం వలన మేమంతా సంతోషంగా జీవిస్తున్నామని ప్రజలు మా వద్ద వాపోయారన్నారు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్లు పెంచి ఇవ్వడం ల్యాండ్ టైటిల్ రద్దు చేయడం చెత్త పన్ను రద్దు చేయడం అన్న క్యాంటీన్లో రివ్యా ఓపెన్ చేయడం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం కోసం డీఎస్సీ నోటిఫికేషన్ అమలు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధి కొరకు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు దీనివల్ల గ్రామ ంలో ఉన్న సమస్యల పరిష్కారం అవుతున్నాయన్నారు. తద్వారా గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుం దన్నారు. రాబోయే నాలుగున్నర సంవత్సరాల కాలంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెంది దేశంలోనే ప్రథమ గ్రామాలుగా ఉత్తమ రాష్ట్రంగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో సోము శ్రీనివాసులు శంకర్ శివకుమార్ దేవా రెడ్డి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రుణ అవగాహన సదస్సు

విశాలాంధ్ర – చంద్రగిరి: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎడిబి చంద్రగిరి బ్రాంచి నందు వ్యవసాయ రుణ అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెటర్నరీ వైద్యులు డాక్టర్ వంశి, తిరుపతి ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఇందిరా ప్రియదర్శిని, ఎఫ్ఎస్బిఐ రాజరాజేశ్వరి, చిత్తూరు రీజినల్ ఆఫీసు నుండి అగ్రి రిలేషన్షిప్ మేనేజర్ వినయ్, బ్రాంచ్ మేనేజర్ దామోదర్ మరియు ఇతర బ్యాంకు సిబ్బంది, 50 మంది పైగా రైతులు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు వంశి వివిధ రకాల ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. బ్యాంకు అధికారులు బ్యాంకు కు సంబంధించిన వివిధ వ్యవసాయ రుణ పథకాలు (గోల్డ్ లోన్స్, క్రాప్ లోన్స్, ఆవుల లోన్లు, పౌల్ట్రీ, గొర్రెలు) మరియు ఇతర ఋణములు గురించి, గవర్నమెంట్ స్పాన్సర్డ్ స్కీమ్స్ పిఎమ్ఎస్బివై, పిఎమ్ఇజిపి, పిఎమ్ జె జెబివై, ఎపివై, పిఎమ్ఎఫ్ఎంఇ, ఎఐఎఫ్, ఎన్పిఎస్, ఎస్ యు ఐ గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించడం జరిగినది.

ఎమ్మెల్యే తామస్,జిల్లా టిడిపి అధ్యక్షులు రాజన్‌కు సన్మానం

విశాలాంధ్ర – కార్వేటినగరం : తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సి.ఆర్.రాజన్, స్థానిక ఎమ్మె ల్యే వి.ఎం. థామస్‌ను మాజీ మండల ప్రధాన కార్యదర్శి హేమంత్ రెడ్డి యూత్ గజమా లతో సన్మానించారు. గత టిడిపి ప్రభుత్వంలో సీఎం ఈవై పథకంలో లబ్ధి పొందిన యువ తను ఎమ్మెల్యే థామస్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జీడి నెల్లూరు జన సేన ఇంచార్జ్ పొన్న యుగంధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, చంద్ర మౌళి రెడ్డి , నాగభూషణ్ రెడ్డి, ఢిల్లీ కుమార్, హేమాద్రిరాము,దాము, చంగల్ రాయలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కు మొక్కను అందించిన నాగేశ్వర్ రాజు

విశాలాంధ్ర – కార్వేటినగరం : ఆర్కే బీబీపేట గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్కు జిల్లా రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వర్ రాజు మొక్కను అందించారు.మొక్కను అందించి నందుకు సవ్యతా అభినందించారు.

జీ తెలుగులో సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

విశాలాంధ్ర –తిరుపతి: జీ తెలుగు సరిగమప తన సరిగమప సీజన్ –16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ఈ నెల 29న, సాయంత్రం 6 గంటలకు, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారమవుతుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను జీ తెలుగు గుర్తిస్తుందన్నారు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుందన్నారు. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారన్నారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారన్నారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ – అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యమన్నారు. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవన్నారు. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశమన్నారు. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నామంటూ ధీమా వ్యక్తం చేశారు.

శ్రీ దేశమ్మ ఆలయం పైకప్పు సీలింగ్ నాణ్యత లోపం

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలోని నగరి మున్సిపాలిటీ టి.ఆర్.కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శక్తి స్వరూపిణి శ్రీ దేశమ్మ తల్లి ఆలయం పైకప్పు సీలింగ్ అప్పుడే నాణ్యత లోపం కారణంగా పిచ్చులు పెచ్చులుగా పడుతూ ఉంది అదృష్టం ఏమిటంటే ఆ టైంలో భక్తులు గాని సిబ్బంది గానీ ఎవరూ లేకపోవడం వలన ప్రమాదం జరగలేదు వెంటనే దాన్ని పునరుద్ధరించాలని భక్తులు కోరుతున్నారు.

కాలువల గుండా

పరవళ్ళు తొక్కుతున్న గంగ నీరు

విశాలాంధ్ర– వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం నాగనందాపురం గ్రామ చెరువులో తెలు గుగంగ నీరు కాలువల గుండా చేరుకుని చెరువు జలకళతో నిండింటంతో అన్నదాతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతోం ది.అదను దాటుతున్నా వర్షాలు ఆశించిన స్థాయిలో కురవక పోవడంతో వరి నార్లు కోసం విత్తనాలు చల్లుకొన్న రైతులు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ఈ చెరువు నమ్ముకుని రెండు వందల హెక్టార్లు పైన రైతుల సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కానీ వర్షాలు రాకపోవడంతో రైతులు చాలా ఇబ్బందిగా గురవుతున్న నేపథ్యంలో తెలుగు గంగ ద్వారా నీరు చేరడం వల్ల చెరువు నిండడంతో రైతులు ఆనంద భాష్పాలతో తెలుగుదేశం ప్రభుత్వం సకాలంలో స్పందించి అన్ని విధాలుగా ఆదుకుంటుందని రైతులు కృతజ్ఞతలుతో హర్షం తెలిపారు.

28న ఉచిత కంటి వైద్య శిబిరం!

విశాలాంధ్ర – పుంగనూరు: పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనం నందు విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈనెల 28 శనివారం రోజున నిర్వహించడం జరుగుతుందని విశ్రాంత ఉద్యోగులు మున స్వామి మొదలియార్ పేర్కొన్నారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చెన్నై శంకర్ నేత్రాలయ వైద్యశాల ఆధ్వ ర్యంలో ఈ కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగు తుందని కంటి చూపులోపం ఉన్నవారు ఈ శిబిరానికి తరలివచ్చి వైద్య చికిత్స నిర్వహించుకోవాలని కోరారు ఈ శిబిరంలో కంటి చూపు లోపం ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. చెన్నై కి వెళ్లడానికి రావడానికి ఉచిత ప్రయాణం ఏర్పాటు చేసి వారందరికీ భోజన సదుపాయం కూడా కల్పిస్తామన్నారు కావున ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'హృదయం' కాపాడుకుందాం : డాక్టర్ పి.విజయకుమార్

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: మంచి ఆరోగ్యం కోసం గుండెను జాగ్రత్తగా కాపాడుకోవాలని ప్రముఖ ఫిజిషియన్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ పి.విజయకుమార్ సూచించారు. ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకుని గురువా రం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ 'యంగ్ ఎట్ హార్ట్' కోసం ఆలోచించాలన్నారు. గుండెను జాగ్రత్తగా కాపాడుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని విజయకుమార్ కోరుకున్నారు. గుండె జబ్బులు రాకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచిం చారు. ప్రపంచంలో జపాన్, పారిస్ లో గుండె జబ్బులు తక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు. గుండె జబ్బు లు రాకుండా ఉండటానికి డాక్టర్ విజయకు మార్ కొన్ని సూచనలు చేశారు. సులభంగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రొటీన్లు, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలు సమపాళ్లలో తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రోజూ 45నిమిషాలు నడక... 20నిమిషాలు వ్యాయామం చేస్తే గుండె ఆరోగ్యంగా ఉంటుం దన్నారు. రెడ్ వైన్ రోజుకు 60మిల్లీ లీటర్లు తీసుకోవచ్చన్నారు. రెడ్ వైన్ గుండెకు ప్రతిక్షకా రిణిగా పని చేస్తుందని విజయకుమార్ తెలిపారు. ఇక మాంసాహార విషయంలో మేకపోతు మాంసం మంచిదన్నారు. ఇందులో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఉంటాయని ఆయన చెప్పా రు. బ్రౌన్ రైస్ ఆరోగ్యానికి చాలా మంచిదని ఆయన సూచించారు. అదేవిధంగా రాగులు, రాగి సంగటి, గోధుమ రవ్వ ఉప్మా, సజ్జ సంగటి ఆరోగ్యానికి చాలా మంచిదని డాక్టర్ విజయకుమార్ తెలిపారు. మంచి ఆరోగ్యం కోసం ప్రతి రోజూ కనీసం 20నిమిషాల పాటు యోగా చేయాలన్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే బరువు తప్పని సరిగా తగ్గించుకోవాలని ఆయన సూచించారు. పొగతాగడం ఆరోగ్యానికి హానికరమన్నారు. ఆల్కహాలు ఎక్కువ మోతాదులో తీసుకుంటే చాలా ప్రమాదమని డాక్టర్ విజయకుమార్ చెప్పారు. ప్రతి ఒక్కరూఈనియమాలుపాటించిగుండెనుజాగ్రత్తగా కాపాడు కోవాలని ఆయన సూచించారు.

29న ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటి నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో 29న ఆదివారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగంచేసుకోవాలని స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సంస్థవారు కోరారు.శ్రీ వెంకటేశ్వర అరవింద ఆసుపత్రి తిరుపతి వారిచే నిర్వహించే కంటి వైద్య శిబిరాన్ని మండల పరిధిలోని కంటి సమస్య ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకొని పరీక్షలకు వచ్చే రోగులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వివరాలు తీసుకురావలసిందిగా వారు కోరారు.

బంగాళదుంప సాగుపై రైతులకు అవగాహన



విశాలాంధ్ర – వి.కోట : బంగాళదుంప పండించే రైతులకు సాగు మెళుకువలపై జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల చే అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలోని దుర్గమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో వి. కోట మండలం లోని రైతులతో పాటు బైరెడ్డిపల్లి మండలంలోని రైతులు హాజరయ్యారు. రైతులనుద్దేశించి శాస్త్రవేత్తలు మాట్లాడుతూ బంగాళాదుంప సాగు లో మెళకువలు అలాగే సస్య రక్షణ పై రైతులకు శిక్షణనిచ్చారు. అనంతరం బంగాళాదుంప సాగు చేయదలచిన రైతులు మొదటగా నాణ్యమైన, ధృవీకరించబడిన విత్తన దుంపలను ఎంచుకుని సాగు చేయాలని సూచించారు. విత్తన దుంపలు నాటే ముందుగా రెడోమిల్ గోల్డ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ మందు ద్రావణంతో విత్తన శుద్ధి చేయాలన్నారు. బ్యాక్టీరియల్ విల్ట్ ఉన్న పొలం లో టొమాటో, వంగ, మిరప లాంటి పంటలతో కాకుండా క్యాబేజ్ ,బీన్స్ లాంటి ఇతర పంటల తో పంట మార్పిడి చేయాలని సూచించారు. బంగాళాదుంపకు ఎక్కువగా వచ్చే ఆకు మాడు తెగులు నివారణకు మెటలాక్సిల్ ం మాంకోజెబ్ 2 గ్రా / లీ లేదా సైమాక్సీనిల్ ం మాంకోజెబ్ పిచికారి చేయాలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పంటలను పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి డి.మధుసూద నరెడ్డి, ఏపి ఎంఐపి పిడి బాలసుబ్రమణ్యం, కోలారులోని కె.వి.కె. శాస్త్రవేత్తలు డా, టి. బి. మంజునాథ్, డా, కె. ఎం. ఆశ, మండల ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మీప్రసూన సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వేనాటి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని మావిళ్లపాడు, కుప్పారెడ్డిపాళ్లెం, టోల్‌ప్లాజా, తల్లంపాడు తదితర గ్రామాల్లో టిడిపి తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేనాటి సతీష్ రెడ్డిని గజ మాలతో అభిమానులు సత్కరించారు. ముందుగా మావిళ్లపాడు గ్రామంలోని తన ఇంటి వద్ద ఉదయం నుండే సూళ్లూరుపేట నియోజక వర్గంలోని తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం, ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు తదితర మండలాల్లో ఉన్న వేనాటి అభిమానులు వేనాటికి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం కేకు కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం కుప్పారెడ్డిపాళ్లెం గ్రామం సమీపంలో ఉన్న మహీరా నిరాశ్రయుల ఆశ్రమంలో వేనాటి సతీష్ రెడ్డికి కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వీరితోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

ఘనంగా టిడిపి యువ నాయకుడు సంపత్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని 21వ వార్డు మంచినీళ్ల గుంటకు చెందిన టిడిపి యువ నాయకుడు సంపత్ జన్మదిన వేడుకలు ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు మధ్య బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలకు టిడిపి సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. 21వ వార్డు వినాయక స్వామి ఆలయ ఆవరణ సమీపం నందు బాణాసంచా కాల్చి భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కమనేని మధుబాబు సంపత్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. లక్కమనేని మధుబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీకి యువత వెన్నెముక కీలకమని రానున్న రోజుల్లో స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధి కార్యక్రమాలకు మనమంతా తోడుగా ఉండి ఆయన నాయకత్వాన్ని బలపరచాలని జన్మదిన వేడుకలకు భారీ ఎత్తున హాజరైన యువతకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మదన్మోహన్ నాయుడు, జనసేన నాయకులు మాధవ్ మహేష్, టిడిపి యువనేత సాలపాక్షి నవీన్, భార్గవ్, ప్రమోద్, రాజా, వినోద్, సుధా, మహేష్, భరత్, గిరి, సెల్వ, మనోజ్, అల్లి, ఇమ్ము, నేతాజీ, సుందర్, వేణు, సూర్య, ధనుష్, జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.

మతి స్థిమితం లేని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారి వెంబడి గుర్తు తెలియని మతి స్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీసుల వివరాలు మేరకు సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగిన మతి స్థిమితం లేని వ్యక్తి నెలబల్లి గ్రామ సమీపంలో ముందుకు పడి మృతి చెందాడు. ఇతను రెండు రోజులు నుండి నెలబల్లి గ్రామ సమీపంలో తిరుగుతున్నట్లు స్థానికులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఈ వ్యక్తి ఫిట్స్‌కు గురైతే అక్కడ ఉన్న స్థానికులు ఫిట్స్‌ను అదుపు చేయటకు పలు ప్రయత్నాలు చేసి అదుపు చేశారు. అయితే మరలా నెలబల్లి గ్రామ సమీపంలో గురువారం తెల్లవారు జామున ఈ గుర్తు తెలియని వ్యక్తి ముందుకు పడి మృతి చెందాడు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే డాక్టర్ థామస్

విశాలాంధ్ర-కార్వేటినగరం: గ్రామాల అభివృద్ధే తన ధ్యేయమని జిడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. గురువారం ఆర్కేవిబి పేట ఉన్నత పాఠశాల ఆవరణంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ థామస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో కార్యకర్తలు కలిసి మెలిసి గ్రామాన్ని, మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో అక్రమ కేసులు, అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిందే చేస్తారని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వంలో వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా టీచర్లను భర్తీ చేసే కార్యక్రమం, అదేవిధంగా పెన్షన్ 3 వేల నుంచి 4 వేలకు పెంచి ఒకటవ తేదీన ఇవ్వడం, పూజలకు ఒకటో తేదీన జీతాలు అందించడం జరిగిందని అందుకే ఇది మంచి ప్రభుత్వాన్ని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో యువత కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షులు రాజన్న మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సీఎం కావడం రాష్ట్రానికి ఓ వరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, రాష్ట్ర రైతు కార్యదర్శి జనార్దన్ రాజు, జనసేన జిడి నెల్లూరు ఇంచార్జ్ పొన్న యుగంధర్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, సర్పంచ్ దివ్య, బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బిగల రమేష్, టిడిపి నాయకులు హేమంత్ కుమార్ రెడ్డి, యువత ఢిల్లీ కుమార్, నాయకులు దాసరి గణేష్ చంద్రమౌళిరెడ్డి, గోపాల్ శెట్టి, శ్రీనివాసులు, చంద్రన్, నరేష్, వాసుదేవరెడ్డి, గోవిందస్వామి, చెంగల్రాయులు, నాగభూషణం రెడ్డి, రాము దాము మురళి జగన్నాథం సతీష్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మిపతి, తహశీల్దార్ భగవతి, ఎంఈఓ విజయ్ కుమార్, కార్యదర్శి లోకేష్, మోహన్ మురళి, జనసైనికులు రాఘవ, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు రైల్వే స్టేషన్‌లోని

మరుగుదొడ్లను ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలి

సిపిఐ పుత్తూరు మండల కార్యదర్శి డి.మహేష్ వినతి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు రైల్వే స్టేషన్ లోని మరుగుదొడ్లకు తాళాలు వేసివుంచడం ద్వారా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ పుత్తూరు మండల కార్యదర్శి డి.మహేష్ అన్నారు. రైల్వే స్టేషన్‌కు వచ్చిన ప్రయాణికులు రైలు ఆలస్యమయ్యే సందర్భాలలో వేచియున్న ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఒకపక్క రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తామని చెబుతూనే మరోపక్క ప్రయాణీకులకు ఎలాంటి సౌకర్యం కల్పించడంలేదని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. దివ్యాంగులు బాధ వర్ణనాతీతం. ప్లాట్‌ఫాంపై ఉన్న కొళాయిల్లో నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, ప్రయాణికులకు వెయిటింగ్ రూమ్‌లు ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించాలంటూ స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన స్టేషన్ మాస్టర్ వెంటనే కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడి వీలైనంత త్వరలో మరుగుదొడ్లను ప్రజల సౌకర్యార్థం అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి గోవి, సిపిఐ నాయకులు రాజేష్, భాస్కర్, కాశి తదితరులు పాల్గొన్నారు.

ఫల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గూడూరు శాఖ వారి ఆధ్వర్యంలో మహాలయ అమావాస్యను పురస్కరించుకొని గురువారం గూడూరు పట్టణంలోని బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో పేద బ్రాహ్మణులకు ఫలసరుకుల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి దాతలుగా ఆలూరు శిరోమణి శర్మ గూడూరు రిటైర్డ్ పోస్టల్ సూపరింటెండెంట్ కనుమెల సుబ్బారావు దాతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా గూడూరు బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షులు ఆనిమెళ్ల శివ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవరచు కోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలపై మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సిహెచ్ శ్రీనివాసరావు మరియు డిబి శ్రీనివాస్ రావు, పి.పురుషోత్తమరావు, వివిఎల్ నరసింహారావు, కె.వెంకటేశ్వరరావు, రాజా నెల క్యాష్ ప్రతినిధి దువ్వూరు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్

టిటిడి అధికారులకు డిక్లరేషన్ ఇవ్వాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఈనెల 28న తిరుమలకు రానున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి టీటీడీ అధికారులకు డిక్లరేషన్ సమర్పించిన తర్వాతే ఆయన పవిత్రమైన శ్రీతిరుమల వెంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం వెళ్లాలని జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లడ్డూ అపవిత్రంపై, వైసీపీవాళ్ళ మాటలు మరింత వేదన కలిగిస్తున్నాయన్నారు. హిందువులంతా సనాతన ధర్మానికి ఏ మాత్రం విఘాతం కలిగినా కలిసికట్టుగా ముందుకు రావాలని, భవిష్యత్తు తరాలకు సనాతన ధర్మాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు.

ఎంఎల్ఏ పులివర్తి నాని చొరవతో రాయలవారి కోటకు మహర్దశ

విశాలాంధ్ర-చంద్రగిరి: ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో రాయలవారి కోటకు మహర్దశ వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో చంద్రగిరి రాయలవారి కోటలో సుమారు 6 కోట్ల నిధులతో సౌండ్ అండ్ లైట్స్‌షో పునః ప్రారంభిస్తున్నట్లు నాని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని బహిరంగ ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్ సహకారంతో 2018లో మూతపడ్డ సౌండ్ అండ్ లైట్స్ షో ఎమ్మెల్యే చొరవతో 6 కోట్లకు పైగా నిధులతో పునః ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. సౌండ్ అండ్ లైట్స్ షో ను శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు సుమారు 1000 మంది విద్యార్థులతో, కూటమి నాయకులతో కలిసి హెరిటేజ్ వాక్ చేసుకుంటూ ఎంతో ప్రాచీనమైన చారిత్రాత్మకమైన ప్రాముఖ్యత కలిగిన రాయలవారి కోటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఫార్మసిస్ట్ సేవలు అమూల్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఫార్మసిస్ట్ చేసిన అమూల్యమని వారు చేసిన సేవలను గుర్తిస్తూ శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫార్మసిస్ట్ లను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని కొత్తపేటలోని శ్రీరామ్ కళ్యాణం మండపంలో శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫార్మసిస్టు దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా సీనియర్ ఫార్మసిస్టులను, పట్నంలోని అన్ని మెడికల్ షాపు ఫార్మసిస్టును అసోసియేషన్ తరపున సన్మానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ రాము మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్ట్‌లు పోషించే కీలక పాత్రను గుర్తించేందుకు ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ రోజు సురక్షితమైన, సమర్థవంతమైన మందుల వాడకాన్ని, రోగి ఫలితాలను మెరుగుపరచడంలో వారి నిబద్ధతను నిర్ధారించడానికి ఫార్మసిస్ట్‌ల అంకితభావాన్ని గౌరవిస్తుందని, వారి నైపుణ్యం, సంరక్షణను గుర్తించడం ద్వారా, ప్రజారోగ్యాన్ని రక్షించడంలో, ప్రోత్సహించడంలో వారి అవిశ్రాంత ప్రయత్నాలకు మేము కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రెసిడెంట్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చడం' అనేది ప్రపంచ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో వృత్తి యొక్క అనివార్యమైన సహకారాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం ప్రజారోగ్యం, శ్రేయస్సును నిర్ధారించడంలో ఫార్మసిస్టులు పోషించే కీలక పాత్రను సూచిస్తుందన్నారు. నాణ్యమైన రోగి సంరక్షణను అందించడంలో, ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో ఫార్మసిస్ట్‌ల నైపుణ్యం, అంకితభావం, వినూత్న స్ఫూర్తిని ఈ రోజు గుర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సెక్రటరీ రాము, శ్రీకాళహస్తి అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు, సెక్రటరీ గోపాల్, ట్రెజరర్ కార్తీక్ రెడ్డి, సీనియర్ ఫార్మసిస్ట్ అమరా జనార్దన్, ఆనంద్ గుప్తా, అసోసియేషన్ కమిటీ మెంబర్లు, శ్రీకాళహస్తి పట్నంలోని అన్ని మెడికల్ షాప్ ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

నితిన్ దంపతులను ఆశీర్వదించిన సీఎం స్టాలిన్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: నరవి ఆసుపత్రి వ్యవస్థాపకుడు జీవి సంపత్ కుమారుడు నితిన్ సంపత్ దంపతు లను బుధవారం తన నివాసానికి ఆహ్వానించిన తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ వారిని తన శ్రీమతి దుర్గా స్టాలిన్‌తో కలిసి ఆశీర్వదించారు. నితిన్ కు అడయార్ ఆనంద భవన్ ఎండీ కేటీ వెంకటేషన్ కుమార్తె అభిరామితో వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరు కాలేక పోయిన సీఎం, వారిని తన స్వగృహానికి ఆహ్వానించి ఆశీర్వదించారు.

తిరుమల తిరుపతి పరిరక్షణకు పాదయాత్ర

విశాలాంధ్ర-పుంగనూరు: తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డూలో జంతువుల కొవ్వు, చేపల నూనె కలుషితం అయినాయని కేంద్ర సంస్థల ద్వారా నిర్ధారణ కావడంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని తీవ్ర మనస్తాపంతో స్వామివారి భక్తుడిగా ఈనెల 27న శుక్రవారం రోజున భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ తిరుమల తిరుపతి పరిరక్షణ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. పీఠాధిపతులు శ్రీశ్రీ యాదావనంద స్వామీజీ శక్తి శ్రీ భగవతి మహారాజ్ స్వామీజీ పరిపూర్ణానంద స్వామీజీ విచ్చేసి పాదయాత్రలో పాల్గొననున్నట్లు తెలిపారు. స్వామీజీలకు బోడె రామచంద్రా యాదవ్ అడుగడుగునా స్వాగతం బ్యానర్లను ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులంతా భారీగా ఈ పరిరక్షణ యాత్రకు తరలివచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామి పరిరక్షణ పాదయాత్ర విజయవంతం చేయాలని బోడె రామచంద్ర యాదవ్ కోరారు.

స్వర్ణాంధ్రపై గ్రామసభ నిర్వహించి ప్రణాళికలను సిద్ధం చేయాలి

విశాలాంధ్ర-సత్యవేడు: స్వర్ణాంధ్ర 2047కు సంబంధించి ప్రతి పంచాయతీ పరిధిలోని గ్రామ సభలు నిర్వహించి తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై పంచాయతీ సెక్రటరీలు,సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ రెండు రోజుల్లో గ్రామ సభలు జరిపి స్వర్ణాంధ్ర ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. అలాగే స్వచ్ఛత హే సేవా ముగింపు కార్యక్రమాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా సచివాలయ పరిధిలో సంబంధిత సచివాలయ సిబ్బంది ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా భాగస్వామ్యం కావడం వల్ల వందరోజుల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. హౌసింగ్ శాఖ ఇన్చార్జ్ డిఈ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో 19 లేఅవుట్లలో కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణాలను మార్చి నెలాఖరుకు పూర్తి చేయాల్సి ఉందన్నారు. గడువు పూర్తయితే బిల్లులు మంజూరు కావన్నారు.ఈ నేపథ్యంలో 500 పక్కాగృహాలకు గాను 389 ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇవన్నీ కూడా పూర్తయ్యేలా సంబంధించిన లబ్దిదారులకు సెప్టెంబర్ 27,28 తేదీల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. దీనిపై సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లు దృష్టి సారించి గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.అంతకు మునుపు స్వర్ణాంధ్రకు సంబంధించిన గోడపత్రికలను అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ ముని రవికుమార్, హరీష్, రజిత, ప్రకాష్, మాధవి, కుముద, లీలామాధవ్, పలువురు అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యంపై దృష్టి సారించండి: ఎంపీపీ రెడ్డప్ప



విశాలాంధ్ర-పెద్దపంజాణి: ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారించాలి అని ఎంపీపీ రెడ్డప్ప వైద్యాధికారులకు సూచించారు. స్థానిక ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఎంపీపీ రెడ్డప్ప తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మురళికి సూచిస్తూ వాతావర ణంలో మార్పుల కారణంగా ప్రజలకు జ్వరాలు దగ్గు జలుబు వంటి వ్యాధుల పాలన పడుతున్నారని వారికి సకాలంలో తగిన చికిత్సలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రజలకు అవగాహన లేకుండా ఆర్.ఎం.పి వైద్యులను ఆశ్రయించి జబ్బు తీవ్రమైన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారని కావున ఏఎన్ఎంలు ఆశా వర్కర్ల ద్వారా వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు పిలుపు

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటాలు తప్పవని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు నియోజకవర్గ పార్టీ శాఖ కార్యదర్శుల సమావేశం విసి గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నియోజక వర్గంలోని ఆయా పార్టీ శాఖలలోని వివిధ వర్గాల ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. పార్టీ శాఖలను బలోపేతం చేయడానికి పార్టీ సభ్యత్వం పెంచడానికి ప్రతి పార్టీ శాఖ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలని శాఖా కార్యదర్శులకు నాగరాజు పిలుపునిచ్చారు. రామన్న రోజుల్లో చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు మిలిటెంట్ పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో చిత్తూరు నియోజకవర్గ పార్టీ శాఖ కార్యదర్శులు విసి గోపీనాథ్, దాసరి చంద్ర, విజయ్ గౌరి, కుమారి, రమాదేవి, జమీలాబి, మునుస్వామి, నాగరాజు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

విశాలాంధ్ర-రామకుప్పం: అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి లక్ష్యమనీ ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి పేర్కొన్నారు మండల పరిధిలోని వీర్నమల, గుట్టూరు తాండా, పెద్ద తాండా, తదితర పంచాయతీలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా నిమగ్నమైన ఇప్పటికే వెయ్యి రూపాయలు పెంచి మూడు వేల రూపాయలు ఇంటివద్దకే పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు చెందిన అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసి అందుకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుందని అదేవిధంగా అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే కడుపు నిండా అన్నం పెట్టే సదుపాయం కల్పించడంజరిగిందని పేర్కొన్నారు. అనంతరం చంద్రన్న కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేసి కంటి చూపు తక్కువ ఉన్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, చలపతి, చిన్నికృష్ణ, మహమ్మద్ రఫీ, రామ్మూర్తి, విజయ్ కుమార్ రెడ్డి, ఆదిల్ బాషా, బాలాజీ నాయక్, కామరాజ్ నాయక్ మరియు వివిధ శాఖల అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుర్వాసన మధ్య విద్యార్థులు చదువులు

విశాలాంధ్ర-ఓజిలి: దుర్వాసన మధ్య విద్యార్థుల చదువులు కొనసాగుతున్నాయి. సంబంధిత అధికారులు, పాలకులు బాధ్య తారహితంగా వ్యవహరిస్తున్నట్లు విద్యా ర్థుల తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. వివరాలు కెళ్తే మండలంలోని బట్ల కనుపూరు ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు స్కూల్ పక్కనే ఉన్న సైడ్ కాలవ పై మూతలు లేకపోవడంతో దుర్వాసన వస్తున్నది, ఈ దుర్వాసన మధ్య విద్యార్థులు చదువు కుంటూ అవస్థలు పడుతున్నారు. కొన్ని సందర్భాలలో మురికి నీరు కాలువ నిండి పోవడంతో వీధి అంతా బురదగా మారి కంపు కొడుతున్న పట్టించుకునేవారు లేరు. ఆ ప్రాంతమంతా ముక్కులు పట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. భోజనం సమయంలో కాలువలో వాలిన ఈగలు భోజనంపై వాలటం వలన విద్యార్థులకు అంటువ్యాధులు వస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు భయపడుతున్నారు. పిల్లల ఆటపాటలు సమయంలో కాలువలో కాలు జారిపడిన సందర్భాలు లేకపోలేదు, వ్యాధులు రాక మునుపే సంబంధిత అధికారులు స్పందించి దుర్వాసన వెదజల్లుతున్న మురికి కాలువపై మూత బండలు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

అభివృద్ధి సంక్షేమ కూటమి ప్రభుత్వ ధ్యేయం

గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని బానిగి సాహెబ్ పేటలో ఇది మంచి ప్రభుత్వం, ప్రజా పరిష్కార వేదిక సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌ను పెంచి ఒకటవ తేదీనే ఇంటింటికి చేరవేస్తున్న ఘనత చంద్ర బాబుకే సాధ్యం అన్నారు. పేద వాడి ఆకలి నింపే అన్న క్యాంటీన్‌లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామన్నారు. టీడీపి హయాంలోనే గూడూరు పట్టణ భివృద్ధి జరిగిందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని, ప్రజలే పాలకులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, నెలబల్లి భాస్కర్ రెడ్డి, వాటం బేడు శివ కుమార్, మట్టం శ్రావణి రెడ్డి, రవీందర్ రెడ్డి పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-పిచ్చాటూరు: కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి గురువారం పిచ్చాటూరు పంచాయతీ కార్యాలయం నందు టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, మార్కెటింగ్ మాజీ చైర్మన్ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఇళంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సత్యవేడు నియోజకవర్గం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీపతి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిచ్చాటూరు మండలం అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయలకు పెంపు చేయడంతో పాటు, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల రూపాయలు లబ్ధిదారులకు అందించిన విషయంను వివరించి, అదేవిధంగా అంగవైకల్యం కలవారికి, బెడ్ రిడెన్ వారికి 15 వేల రూపాయల వరకు పింఛను పెంపు చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి బడుగు బలహీన శ్రామిక వర్గాలకు 5 రూపాయలకే అల్పాహారం, భోజనం అందిస్తోందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన లేని టైటిల్ యాక్టివ్ రద్దు వంటివి ఉన్నాయన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అబద్దాలు చెప్పి అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు సర్వ నాశనం చేశారు అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి 100 రోజుల్లోనే అనేక హామీలను నెరవేర్చినట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాణి, టిడిపి నాయకురాలు సుమలత, రవి, బిజెపి నాయకులు ఆనంద్ సచివాల సిబ్బంది, మరియు టిడిపి కార్యకర్తలుపాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర-సోమల: సోమల మండలం చింఎ రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర నాయుడు(59) గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం గుండెపోటు రావడంతో పెద్ద ఉప్పరపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తుండగా 10 గంటల ప్రాంతంలో మతి చెందినట్లు తెలిపారు. సుధాకర నాయుడు భార్య పద్మావతి, ఇద్దరు కుమారులు జయదీప్, వైదీప్ ఉన్నారు. రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విధులకు సెలవు పెట్టారు. ఇంతలోనే గుండెపోటు రావడం మృతి చెందారు. కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖ సాగరంలో మునిగిపోయారు. సుధాకర నాయుడు మృతికి మండలంలోని యూటీఎఫ్, ఎస్‌టియు సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన పుంగనూరు బిజెపి నాయకులు

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని బిజెపి జిల్లా ఎస్సీ సెల్ మోర్చా నాయకులు నరసింహులు రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు అయబ్ ఖాన్ మఠం బాబు టీవీఎస్ ప్రసాద్ గురువారం రోజున కలికిరిలోని బిజెపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ బిజెపి ఇంచార్జ్ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పుంగనూరు నియోజకవర్గ సమస్యలను ముఖ్యంగా పట్టణంలోని రహదారులు టిడుకో ఇండ్ల సమస్యలను ఆయనకు వివరించడం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకోని వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు త్వరలోనే పుంగునూరు పర్యటన ఖరారు చేసుకుని రావడం జరుగుతుందని ప్రధాన సమస్యలు గుర్తించి పరిష్కారం కోసం చర్యలు చేపడతామని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సూచించినట్లు వారు తెలిపారు.

ఘనంగా వేనాటి సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి సతీష్ రెడ్డిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేనాటి సతీష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, కుటుంబ సభ్యులకు, నాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేనాటి సురేష్ రెడ్డి, తిరుపతి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టి పెరుమాలు, గూడూరు ఆరుముగం రమేష్, చెంగయ్య యాదవ్, బట్ట సుబ్రహ్మణ్యం, బుద్ధి విజయలక్ష్మి, నూలేటి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ రోజు నారాయణ వనం మండల కేంద్రంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంనారాయణవనం భాగంగా లిమండల పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు యూనిట్ ఇన్చార్జి కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి యాకోబు కుమార్, మురళీ, మహేంద్ర, వాసు, వేధముత్తూ, సెల్వరాజ్, పాల్ రమేష్, ఆరుల్, డిల్లీబాబు, నాగూర్, కిషోర్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతతో ప్రజా సమస్యలు పరిష్కరించి రుణం తీర్చుకుంటా

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురువారం ఉదయం ఎం ఆర్ పల్లి సర్కిల్ లో కమిషనర్ నారపురెడ్డి మౌర్య అధ్యక్షతన జరిగింది. ఏడు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమం ముగిసింది. వంద రోజుల ఎన్డీఏ పాలనలో అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా వేదిక పేరిట ఇది మంచి ప్రభుత్వం ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. తిరుపతిలో మొదటి సమావేశం ఈనెల 20వ తేది జీవకోనలో ప్రారంభం కాగా చివరిది ఎం ఆర్ పల్లి వద్ద ముగిసింది. కాగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వంద రోజుల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేసిన ఎన్నికల హామీలను ప్రజలకు వివరించినట్లు చెప్పారు. 50 డివిజన్లలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించ నున్నట్లు ఆయన తెలిపారు. భారీ మెజార్టీతో గెలిపించిన తిరుపతి వాసుల సమస్యలను బాధ్యతతో పనిచేసే రుణం తీర్చుకుంటానని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు అప్పులు పాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ప్రధాని మోది సహకారంతో నడిపిస్తున్నారని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో సాగిన రాక్షస పాలనలో పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను మూసేసి వాటిని తమ అనుచరులకు లీజ్ కు ఇప్పించారని ఆయన విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారకను వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్‌లను పునః ప్రారంభించిందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఎంబీఏ కూటమి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆయన చెప్పారు. డివిజన్లలో విధి లైట్స్, డ్రైనేజీ కాలవల్లో పూడిక తీయడం, తాగునీరు సక్రమంగా అందించడం త్వరితగతిన చేస్తామని ఆయన తెలిపారు. కాగా శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి హిందూ ఏతర మతస్థులు వస్తే తమకు శ్రీవారి పట్ల విశ్వాసం ఉందని సంతకం చేయాలనే నిదందనను జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో ఒక్క రోజూ పాటించలేదని ఆయన ఆరోపించారు. ఏ ముఖం పెట్టుకుని స్వామి దర్శనానికి వస్తున్నారో ప్రజలకి మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేషన్ పరిధిలో మూడు పథకాలను అమలు చేసినట్లు కమిషనర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రాధాన్యతీస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, శ్రీధర్ వర్మ, మురళినాథ్ రెడ్డి, చినబాబు, ఇనుకొండ సుబ్రమణ్యం, మహేష్ యాదవ్, జనసేన నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రాజా రెడ్డి, డాక్టర్ ఆకుల వనజ, బాలసుబ్రమణ్యం అయ్యంగారు, జానకి రామ్, ప్రకాష్, రాధా, ధరణి, లోకేశ్వర్ రెడ్డి బిజేపీ నాయకులు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార స్థితిని మెరుగుపరచుకోవాలి

విశాలాంధ్ర-రొంపిచెర్ల: గర్భవతులు బాలింతలు పోషకాహార స్థితిని మెరుగుపరుచుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శిరీష అన్నారు. గురువారం చెంచెమ రెడ్డి గారి పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మహోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో అందజేసిన పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు గర్భవతులు బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, తినాలని అన్నారు. కోడిగుడ్లు, పాలు, క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఆరోగ్య పరిక్షలు చేసుకొని రక్తహీనతకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు అలివేలు, సంపత్ కుమారి, లావణ్య, హసీనా, లక్ష్మి, జయమ్మ, దీప తదితరులు పాల్గొన్నారు.

మానివేసిన చదువును ఓపన్ స్కూల్‌తో పూర్తి చేయవచ్చు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: అనివార్య కారణాల వలన మధ్యలో చదువు మానివేసిన చదువును మరళా ఓపెన్ స్కూల్‌తో పూర్తి చేయవచ్చునని ఓపెన్ స్కూల్ తిరుపతి జిల్లా రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేందర్ రావు మరియు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ గురుస్వామి రెడ్డి లు అన్నారు. తిరుచానూరు ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో వారు ఓపెన్ స్కూల్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడో మానివేసిన చదువును కొనసాగించడానికి ఓపన్ స్కూల్ చక్కటి అవకాశం కల్పించిందని చెప్పారు. ఎలాంటి చదువు లేకపోయినా 14 ఏళ్లు పూర్తి అయిన వారు పదవ తరగతి,పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ద్వారా చదవవచ్చునని తెలియజేశారు.ఓపెన్ స్కూల్ ధ్రువీకరణ పత్రాలు కూడా రెగ్యులర్ విద్యతో సమానమని వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వారి వారి పరిధిలోని డ్రాప్ అవుట్లను గుర్తించి ఓపెన్ స్కూల్ నందు చేర్పించడానికి కృషి చేయాలని తెలిపారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాలను గత సంవత్సరం కంటే కూడా ఎక్కువ జరిగేటట్లు ప్రయత్నించాలని సూచించారు. ఓపెన్ స్కూల్ నందు ప్రవేశాలు పొందినవారు సెలవు రోజులలో 31 పిసిపి తరగతులకు హాజరవల్సిన అవసరం ఉందని దీనివలన తరగతి పుస్తకాల పైన పట్టు వస్తుందని అభ్యాసకులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయుడుపేట మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

విశాలాంధ్ర-నాయుడుపేట: మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా గురువారం బాధ్యతలు చేపట్టిన షేక్ ఫజులుల్లాను పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డిలు కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్‌కు శాలవాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయురాలు అనిత

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలం కేంద్రములోని కీళగరం దళితవాడలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న అనిత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగా డివో ఓ శేఖర్ ఆయన చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. అందుగ్గాను కీలగరం దళితవాడ ప్రాథమిక పాఠశాలలో గ్రామాల్లో సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ భర్త టి షణ్ముగం మాజీ సింగల్ విండో చైర్మన్ టీ ఊరప్ప వారి ఆధ్వర్యంలో విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు ఘన సన్మానం స్కూల్ చైర్మన్ చెల్లా దొరై వైస్ చైర్మన్ కే అరుణ విద్యార్థి తల్లిదండ్రులు అందరూ కలిసి జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం చేయడం కాకుండా ఇలాగే ఎన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని మండల సీనియర్ నాయకులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే టిడిపి ధ్యేయం

విశాలాంధ్ర-పెద్దపంజాణి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమని నిర్వహిస్తుందిని గురువారం రాజు పల్లి గ్రామంలో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం భాగంగా ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ అతికించి, కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వంద రోజులు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమం గురించి ప్రతి ఒక్కటి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి భాను ప్రతాపరెడ్డి బాలకృష్ణారెడ్డి నాగరాజ్ యాదవ్ ప్రవీణ్ కుమార్ కిరణ్ గణేష్ జైపాల్ రెడ్డి చందు సచివాలయ సిబ్బంది శ్రీలేఖ నాగరేఖ మహేష్ రాజు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతి ఒక్క రిమాండ్ ఖైదీలు తప్పక చట్టం పై అవగాహనా కలిగివుండాలని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. హైకోర్టు ఆదేశాలమేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని సబ్ జైలును శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్ శ్రీనివాస్ నాయక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క రిమాండ్ ఖైదీలకు తప్పక చట్టం పై అవగాహనా కలిగివుండాలి అన్నారు. అలాగే బెయిల్ గురించి మరియు, ఉచిత న్యాయం, న్యాయ చట్టం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. పరిసరప్రాంతాలు పరిశుభ్రముగా ఉండాలని తెలిపారు. మీకు ఏ సమస్యవున్న ఒక అర్జీ రూపంలో ఇచ్చినచో మీ సమస్య పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని న్యాయమూర్తి ఖైదీలకు తెలిపారు. ఈ కార్యక్రమములో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, కోర్ట్ సిబ్బంది, సబ్ జైలు సిబంది పాల్గొన్నారు.

రఘురామకృష్ణం రాజును ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలి

విశాలాంధ్ర-పలమనేరు: ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజును పదవి నుండి వెంటనే తొలగించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డి.వి. మునిరత్నం, దేవరాజు, పార్థసారధి డిమాండ్ చేశారు. అందులో భాగంగా గురువారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు భూదేవి అధ్యక్షతన ఈ విషయంపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి చిల్లర శేష్టల్లాగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫ్లెక్సీ చింపి తన కలఅహంకారాన్ని ప్రదర్శించాడని ఘాటుగా విమర్శించారు. ఇలాంటి కులాలను రెచ్చగొట్టే నీచమైన వారు ప్రజా ప్రతినిధులుగా కొనసాగే అర్హత లేదన్నారు. అదేవిధంగా కాకినాడలో దళిత వైద్యుడు ఉమామహేశ్వరరావు పై ఎమ్మెల్యే పంతం నానాజీ దాడి చేయడం క్షమించరాని నేరమని అభివర్ణించారు. మణి, గుర్రం సుబ్రహ్మణ్యం శివన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతూ , కఠినమైన చట్టాలు వస్తున్నప్పటికీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై రోజురోజుకు విపరీతమైన దాడులు జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజన ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు ఇలా దాడులు చేస్తూ పోతుంటే సామాన్యులు కూడా దాడులు చేసే అవకాశం లేకపోలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్యేలు రఘురామ కృష్ణంరాజు, పంతం నానాజీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, వినోద్ కుమార్, బాబు, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

వికృతమాలలో వైసిపి అక్రమ కట్టడాలు తొలగింపు

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు మండలం వికృత మాలలో వైసీపీ హయంలో నిర్మించిన అక్రమ కట్టడాలను గురువారం రెవెన్యూ అధికారులు తొలగించారు. వికృతమాల పంచాయతీ పారిశ్రామికంగా, అభివృద్ధి చెందింది దీంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందింది విక్రమంలో అక్రమార్కులు గత ఐదేళ్ల పాలనలో ఎక్కడ ప్రభుత్వము కనిపిస్తే అక్కడ వాళ్ళు పోయి కబ్జాల్పడ్డారు. సర్వే నెంబర్ 51 లో ఉన్న ప్రభుత్వ స్థలంలో మండల స్థాయి వైసీపీ నేతలు కొందరు పదుల సంఖ్యలో అక్రమ కట్టడాలను కట్టారు. వీటిపై ప్రజల నుంచి పలు ఫిర్యాదులు రావడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి గురువారం పూర్తిస్థాయిలో అక్రమ కట్టడాలను తొలగించారు. ఏర్పేడు తాసిల్దార్ భార్గవి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఆక్రమణలను తొలగించారు.. సుమారు 14 గదులను బుధవారం తొలగించారు.. సర్వేనెంబర్ 51 లోనే మిగిలిన రెండు భవనాలు పై కోర్టులో కేసు నడుస్తున్న అందువల్ల తొలగించలేదు.

హెడ్ కానిస్టేబుల్ చలపతి హార్ట్ ఎటాక్‌తో ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-పలమనేరు: నియోజకవర్గం లోని బైరెడ్డిపల్లి మండలం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న చలపతి హార్ట్ ఎటాక్‌తో ఆకస్మికంగా మృతి చెందారని పోలీసులు తెలిపారు. గత రెండు నెలలుగా బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్.ఐ. ఏఎస్.ఐ లేకున్నా హెడ్ కానిస్టేబుల్ గా విధులు చక్కగా నిర్వర్తించారని అలాంటిది ఆయన ఆకస్మికంగా మృతి చెందడం స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

జగన్ వస్తున్నాడు... జాగ్రత్త గోవిందా!

టిడిపి బిసి విభాగం నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రపంచంలో గల కోట్లాది మంది ఏడుకొండల స్వామి భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా అనేక అక్రమాలకు పాల్పడి, ఆఖరికి పరమ పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో కలుషితం చేయించి తిరుమల కొండలను అపవిత్రం చేసిన జగన్ వస్తున్నాడని, గోవిందుడు జాగ్రత్తగా ఉండాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీటీడీని ఏటీయంగా మార్చిన జగన్ రెడ్డి బృందం, తిరుమలకు విచ్చేసి డిక్లరేషన్ పై సంతకం చేయకుండా స్వామివారిని దర్శించుకోవాలనుకోవడం భక్తులను అవమానించినట్లే అని ఆరోపించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు హిందూ ధర్మం, ఆలయాలపై జగన్ రెడ్డి యుద్ధం ప్రకటించాడని, జనం ఛీకొట్టినా జగన్ లో మార్పు రాలేదని, పవిత్ర పుణ్యక్షేత్రాలను అపవిత్రం చేస్తూ హిందూత్వంపై జగన్ తన ద్వేషాన్ని చూపిస్తూనే ఉన్నాడని ఆరోపించారు. హిందూ దేవుళ్ల పాలిట దెయ్యంగా మారి విగ్రహాల ధ్వంసం, రథాల దగ్ధం, ఆలయాలపై దాడులు వంటి వికృత చేష్టలకు పాల్పడుతూ జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని ఆరోపించారు. జగన్ బెంగళూరు యలహంక ప్యాలెస్ కి వెళ్ళి రావడంతోనే ఏపీలో ఏదో ఒక విధ్వంసం జరుగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోందని, అనంతపురం జిల్లాలో రథం తగలబెట్టిన వైసీపీ కార్యకర్త ఈశ్వర్ రెడ్డి వెనక ఉన్నది జగన్ రెడ్డేనని అనుమానం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో హిందూ దేవాలయాలైన రామతీర్థం, శ్రీశైలం, తిరుమల, సింహాచలం మొదలైన పవిత్ర పుణ్యక్షేత్రాలలో జరిగిన అక్రమాల కుట్రపై కూడా సమగ్ర విచారణ జరిపి, దోషులను చట్ట పరిధిలో శిక్షించే విధంగా సిట్ విచారణ పరిధిని పెంచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం అలియాస్ బుజ్జి, శివ, భాస్కర్, కృష్ణమూర్తి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత

విశాలాంధ్ర-గూడూరు: భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో స్థానిక ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు..ఈ సందర్భంగా డాక్టర్ కోట సునీల్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గొప్ప నాయకుడని మన దేశాన్ని ముందుకు తీసుకెళు తున్నటువంటి గొప్ప నేత నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని తెలిపారు. అనంతరం బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప మాట్లాడుతూ భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని తెలిపారు. యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికారి ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం మంచిదని, రక్తహీనతతో బాధపడుతున్నటువంటి పేదలకు ఉపయోగపడేలా చేస్తామని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ భారతదేశాన్ని విశ్వ గురువుగా చేయాలని తపనతో పని చేస్తున్నటువంటి గొప్ప నాయకుడని ఆయన పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మా బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ గాలి ప్రకాష్ నాయుడు, బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్, ప్రధాన కార్యదర్శి బీజేవైఎం కిరణ్ కుమార్ రెడ్డి, ప్రణయ్, కార్తీక్, బాలాజీ, బీజేవైఎం నాయకులు, విద్యార్థులు యువత తదితరులు పాల్గొన్నారు.

మినీ గురుకులంలో సామూహిక జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని స్థానిక మినీ గురుకులంలో శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, మయూరి శ్యామ్ యాదవ్ విద్యార్థులకు సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. జన్మదినం జరుపుకుంటున్న 5మంది విద్యార్థినుల చేత భారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం నియోజక వర్గ స్థాయి లో జరిగిన కోకో క్రీడా నందు జిల్లాకు ఎంపికైన ముగ్గు రు విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులు ను అందచేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మేరీ ప్రియత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో నిరంతర ఆదాయం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ప్రకృతి వ్యవసాయంలో నిరంతర ఆదాయం వస్తుందని తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముఖం మాలి ప్రతినిధులకు తెలిపారు. రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ 'ఏపీసీఎన్ఎఫ్' (ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) ద్వారా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను అధ్యయనం చేయడానికి తిరుపతి జిల్లా తిరుపతి మండలం వేమూరు గ్రామాన్ని గురువారం7 మంది సభ్యులతో కూడిన మాలి ప్రతినిధులు బృందం సందర్శించారు. ముందుగా మాలి దేశ ప్రతినిధులను సాదరంగా పుష్పగుచ్ఛాలను ఇచ్చి స్వాగతం పలికారు. మాలి బృందంతో అయ్యప్పనాయుడు క్షేత్రంలో సమావేశం ఏర్పాటు చేసి వారికి తిరుపతి జిల్లాలో పండిచే పంటల వివరాలను తెలియజేశారు. ఇప్పటి వరకు తిరుపతి జిల్లాలో 45 వేల మంది ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్నారని వివరించారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఎలా పొందుతారు అని మాలి ప్రతినిధుల బృందం ప్రశ్నించగా ప్రవేట్ ఆర్గనైజేషన్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఫీజు చెల్లించి గ్రూపుల ప్రకారం సర్టిఫికేషన్ పొందుతారని వివరించారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాలిలకు కాషాయం, తుటికాడ కాషాయం ఉమ్మెత్త కాషాయం, పెడ మూత్ర ఇంగువ ద్రావణాలను తయారు చేసి చూపించడమే కాకుండ వాటి ఉపయోగాలను సవివరంగా వివరించారు. అనంతరం వేమూరు గ్రామ రైతు అయ్యప్ప నాయుడు ఎ.టి.యం, ఎ గ్రేడ్,లను సందర్శించడం జరిగింది. అనంతరం రామచంద్రాపురం మండలం చుట్టుగుంట రామచంద్రాపురం గ్రామంలో శ్రీ రామాలయం నందు మహిళా సంఘాల సమావేశం నిర్వహించారు. సికె పల్లి పంచాయతీ కాలేపల్లి గ్రామంలో న్యూట్రి గార్డెన్స్ వాటి ప్రయోజనాలు మహిళలతో ముఖాముఖి చర్చించి ప్రకృతి వ్యవసాయంలో పండించే కూరగాయలు వాటి పోషకాలు గురించి న్యూట్రిషన్ సుజాత వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ సురేంద్ర రెడ్డి, జిల్లా అడ్వైజర్ రవిచంద్రప్రసాద్, అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ పట్టాభిరెడ్డి, ఎన్, ఎఫ్,ఎ లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య తీరాలంటే...

సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరగాలి

– కేంద్ర ప్రభుత్వం పిఎంఈజిపి ద్వారా సబ్సిడీ మంజూరు : ఎంపీ దగ్గు మళ్ళ పసాదరావు

విశాలాంధ్ర – చిత్తూరు : నిరుద్యోగ సమస్య తీరాలంటే సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరగాలని చిత్తూరు ఎం.పి. దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు పేర్కొన్నారు. జిల్లా సచివాలయం లోని డి అర్ డి ఏ సమావేశ మందిరంలో పి ఎం ఈ జి పి పథకము నకు సంబంధించి జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్ర మానికి చిత్తూరు ఎం.పితో పాటు ఖాదీ గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర కమిషన్ (కెజిఐసి) డైరెక్టర్ డా. ఎస్. గ్రీప్, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డిఆర్‌డిఏపిడి తులసి, ఎల్ డి ఎం హరీష్, తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య తీరాలంటే సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరగాలన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించడంతో పాటు రాష్ట్ర ఆదాయం పెరుగుతు ందని ముఖ్యమంత్రి భావిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభు త్వం పిఎంఈజిపి కింద విరివిగా రుణాలు, సబ్సిడీ మంజూరు చేస్తున్న దన్నారు. చదువుకున్న యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని మరికొందరికి ఉపాధి కల్పించవచ్చు న్నారు. దీని ద్వారా జిల్లాలో నిరుద్యోగ సమస్యను తగ్గించవచ్చన్నా రు. ఔత్సాహికులు వారి ప్రాజెక్టులు సిద్ధంగా ఉంటే త్వరితగతిన ఋణాలు మంజూరు చేయాలని ఎల్ డి ఎం కు సూచించారు. డిఆర్డిఏ ద్వారా అవగా హన కల్పించాలన్నారు. ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్ లో టమోటా ప్రొసెసింగ్ యూనిట్ లు, మామిడి గుజ్జు పరిశ్రమ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. పట్టుగూళ్ల పెం పకం, పాల డైరీ, పౌల్ట్రీ, హొటల్ ల ఏర్పాటుకు సంబంధించి స్కీమ్ లు ఉన్నాయని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. మండల, నియోజకవర్గ పరిధిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పా టు చేయడం జరుగుతుం దన్నారు.అసిస్టెంట్ కలెక్టర్ మాట్లా డుతూ వృత్తిలో ప్రావీణ్యం ఉన్న వారు ఒక క్లస్టర్ గా ఏర్పడి వ్యాపారం మొదలు పెడితే మరింత ఫలితాలు వస్తాయన్నారు. వ్యాపారం చేయదలచిన వారు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడ ీని ఒక ఆసరాగా భావించి ఎదగాల న్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్ర మల రాష్ట్ర కమిషన్ (కెజిఐసి) డైరెక్టర్ మాట్లాడుతూ పిఎంఈజిపి కింద ఉపాధి కల్పించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా కెజిఐసి ద్వారా చేతి మగ్గాలు ఉన్న వారికి వారు నేసే బట్టల ఉత్పత్తిని, నాణ్యతను పెంచే విధంగా పవర్ లూమ్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. మామిడి, టొమాటో గుజ్జు తయారీ పరిశ్రమలకు రూ.50 లక్షల వరకు రుణాలు అంది ంచడం జరు గుతుందన్నారు. వ్యాపారం మొదలు పెట్టాలనుకున్న వారు వారి ప్రాజెక్టు వివరాలను సవివరంగా తయారు చేసుకుని ముందుకు రావాలన్నారు. ఔత్సాహికులకు ప్రభుత్వం, బ్యాంక్ లు అండగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిఎంఈజిపి సబ్సిడీ వివరాలు సంబంధింత అంశాలపై సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఏ అధికారులు ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి



విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండు చేశారు. శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డికండ్రిగ వద్ద ట్రెంచ్ వివాదం జరిగిన ప్రదేశాన్ని గురువారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ... అధికార పార్టీ నాయకులు ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న స్థానికంగా ఉన్నసెబ్, మైనింగ్ అధికారులు మామూళ్ల మత్తులో పడి అడ్డుకో వడం లేదని ఆయన ఆరోపించారు. స్వర్ణముఖి నదిలో తవ్వకాలు చేపడితే భూగర్భ జలాలు అడుగంటు తాయని తెలిసినప్పటికీ అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. అక్రమార్కులు స్మశాన దిబ్బలను కూడా చూడకుండా యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నార న్నారు. ఇప్పటికైనా కలెక్టరు స్పందించి ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మురళి డిమాండు చేశారు. లేదంటే పుల్లారెడ్డికండ్రిగ గిరిజనులు, దళితులను ఐక్యం చేసి అధికార పార్టీ ఇసుక బకాసు రులను ఎండగ డతామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, రూరల్ మండలం కార్యదర్శి మించల శివకుమార్, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే

– కార్మికుల ఆరోగ్య పరిరక్షణ ముఖ్యం : కమిషనర్

విశాలాంధ్ర – తిరుపతి : నగర పరిశుభ్రతకు అహర్నిశలు పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి, వారి ఆరోగ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ సహకరిస్తామని ఎమ్మె ల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా గురు వారం ఇండోర్ స్టేడియంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు, పిపిఈ కిట్లను ఎమ్మెల్యే, కమిషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరం పరిశుభ్రంగా ఉందంటే కారణం పారిశుద్ధ కార్మికుల నిరంతర కృషేనన్నారు. ఎవరూ చేయలేనటువంటి పనుల ను వారు మురుగు కాలువల్లో సైతం దిగి చేస్తున్నా రన్నారు. అటువంటి వారే మనకు నిజమైన దేవుళ్ళతో సమానమని అన్నారు. వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రజలు చెత్త ఎక్కడబడితే అక్కడ పడేయ కుండా మన ఇంటికి వచ్చిన నగర పాలక సంస్థ సిబ్బందికి అందించి నగర పరిశుభ్రతకు సహకరిం చాలని అన్నారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగర పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కూడా ఎంతో ముఖ్యమన్నారు. అందుకే వారికి రక్షణ కిట్లను, వారు అనారోగ్యం పాలు కాకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిం చే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య పరీక్షల్లో పారిశుధ్య కార్మికులందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమర య్య, జిల్లా వైద్య ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ శ్రీహరి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

హమాలీ కార్మికులకు ప్రభుత్వం

సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

- ఇల్లు లేని వారికి ఇంటి జాగా చూపించాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర – తిరుపతి : నగర కేంద్రమైన బైరాగి పట్టిడి సిపిఐ కార్యాలయంలో హమాలి శాఖ సమావేశం ఎన్డీ రవి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి హాజరయ్యారు అనంతరం సభ్యులు ఉద్దేశిం చి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ తిరుపతి పట్టణంలో అనేక రంగాల్లో పనిచేస్తూ ఉన్నటువంటి ఆమాలీ కార్మికులకు ప్రభుత్వమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి బోర్డు ద్వారా ప్రమాద శాతం హమాలీ చనిపోతే ఐదు లక్షల రూపా యలు సంక్షేమ బోర్డు ద్వారా ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారికి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే కార్మికు లకు సొంతంగా ఇంటి స్థలాలు లేనటువంటి వారికి ఇంటి స్థలాలు కల్పించాలని గతంలో వైఎస్ఆర్సిపి ఇచ్చినటువంటి పట్టాలకు ఇంటి స్థలాలు ఇంతవరకు చూపిం చలేదని వారికి అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హమాలీలు పనిచేసేటువంటి స్థలంలో హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా షాపులు తో మాట్లాడి సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే తిరుపతి పట్టణంలో చిన్నచిన్న గుంతలు సమస్యల పైన స్పందించి ఆర్ఎంబి అధికారులు మున్సిపల్ అధికారులు గుంతల మరమ్మత్తులు చేపట్టాలని సాయంత్రం అవుతే డ్రగ్స్ యువకులు విపరీతంగా వాడుతూ ఉన్నారని వీటి పైన ఇంటెలిజెన్స్ నిఘా ఏర్పాటు చేసి డ్రగ్స్ అరికట్టవలసినటువంటి అవసరం ఉందని దీనివలన యువకులు ప్రజల్ని ఇబ్బంది పడుతూ ఉన్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ నగర కార్యదర్శి జే.విశ్వనాథ్ ఏ.బాబు మునికృష్ణ నాగరాజు జె హరిదాసు ఏ వెంకటేష్ ఏ సురేష్ వై అనిల్ ఏం. బాబు తదితరులు పాల్గొన్నారు

ముక్కంటి సేవలో రష్యా భక్తులు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురు వారం రష్యాకు చెందిన 43మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షి ణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చి వాహనంపై ఊరేగిన శ్రీ కళ్యాణ వెంకన్న

విశాలాంధ్ర – చంద్రగిరి: గురువారం పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని శ్రీనివా సమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో సీతా లక్ష్మణ సమేత శ్రీ రాములు వారు మరియు హనుమంతులు వారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీ ధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరల క్ష్మి, ఏ ఈ ఓ యమ్ గోపీనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ వల్లం శెట్టి రమేష్ బాబు, అర్చకులు : దివి మురళి కృష్ణమా చార్యులు స్వామి, గోపాల్ బట్టాచ ర్యులు సంతాన కృష్ణన్ స్వామీ అధ్యాపక , డాక్టర్ ఇల్లందు లక్ష్మీ రాజేష్ స్వామీ పరిచా రిక, నల్లురి విష్ణు మూర్తి స్వామీ పరిచారిక ,సెక్యూరిటీ సిబ్బంది మంకు చిరంజీవి జమేధార్ మరియు ఆలయ సిబ్బంది.

టీటీడీ ఈవోను మర్యాదపూర్వకంగా కలిసిన కేఎంఎఫ్ ప్రతినిధులు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (నందిని డైరీ) ప్రతిని ధులు గురువారం టీటీడీ ఈవో జె.శ్యామలరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో కేఎంఎఫ్ ప్రతినిధులు నందిని డైరీ ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా ఈవోకు వివరించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో గౌతమి, కేఎంఎఫ్ ఎండి ఎంకె జగదీష్, డైరెక్టర్లు రఘునందన్,రాజశేఖర్ మూర్తి, మంజునాథ్ పాల్గొన్నారు.